RNI No: 2011 / 39606


# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 164 శుక్రవారం 8 ఆగస్టు 2025

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.కోటి విరాళం

తిరుమల పబ్లిక్ టుడే ప్రతినిధి: శ్రీవేంకటేశ్వర ప్రాణదానం ట్రస్టుకు గురువారం రూ.కోటి విరాళంగా అందింది. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి దాత సికెపిసి ప్రాపర్టీస్ ఎండి చిరాగ్ పురుషోత్తం ఈ మేరకు విరాళం డిడిని టిటిడి చైర్మన్ శ్రీ బీ.ఆర్ నాయుడుకు అందజేశారు. తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఎందరో పేద రోగులకు శ్రీవెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తున్న టిటిడి ఔదార్యాన్ని దాత కొనియాడారు.గుండె, మూత్రపిండాలు, మెదడు మొదలైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న అనేకమంది పేదలకు ఉచిత సేవలందిస్తున్న ఇలాంటి గొప్ప ట్రస్ట్ కు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రూ. కోటి విరాళం అందజేసినందుకు దాతను టీటీడీ చైర్మన్ అభినందించారు.






## సమాజ సేవలో ముందుంటాం:వాసవి క్లబ్

రైల్వే కోడూరు పబ్లిక్ టుడే ఆగస్టు 8: సమాజ సేవలో ముందుంటామంటున్న వాసవి క్లబ్ సభ్యులు గురువారం సాయంత్రం మండలంలో ని శెట్టిగుంట ప్రభుత్వ (మిగతా 2వ పేజీలో)

## జోరుగా వైకాపా జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారం

### పాల్గొన్న ఎంపీ అవినాష్, కేతిరెడ్డి, రామసుబ్బారెడ్డి

పులివెందుల (పబ్లిక్ టుడే): పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో వైకాపా ప్రచార జోరు ఊపందుకుంది. గురువారం మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లెలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి , మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి లు వైకాపా అభ్యర్థి తుమ్మలూరు హేమంత్ రెడ్డి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాల ని ఓటర్లను అభ్యర్థించారు. గత ఐదేండ్ల జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలు గురించి ప్రజలకు వివరిస్తూ అభివృద్ధికి పాటు పడే వైకాపా అభ్యర్థిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు ప్రచారం నిర్వహించడానికి గ్రామానికి విచ్చేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి (మిగతా 2వ పేజీలో)

## ఓటమి నుంచి తప్పించుకునేందుకే లేనిపోని ఆరోపణలు

### జగన్ మెప్పుకోసం రెచ్చగొడుతున్న రాచమల్లు, సతీష్

### ఇంటికి పిలిపించుకొని దాడులు చేస్తున్న వైకాపా నాయకులు

### ఎంఎల్సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల (పబ్లిక్ టుడే ): పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో ఓటమి నుంచి తప్పించుకునేందుకే పోలిసుల పైన ప్రభుత్వం పైన వైకాపా నాయకులు లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారు అని టీడీపీ వైపు తిరుగుతున్నారు అని రాజా అనే వ్యక్తిని ఇంటికి పిలిపించుకొని ఈ కొత్తపల్లి వైకాపా నాయకుడు బాల గండిరెడ్డి దాడీ చేసి బెదిరిస్తున్నది మీరు అని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల (మిగతా 2వ పేజీలో)




# బాబు చెప్పడమే తప్ప ఏమీ చేయుడు

## మాజీ ఎమ్మెల్యే చింతల విమర్శ

కె.వి పల్లి, ఆగస్టు 7, పబ్లిక్ టుడే: కె.వి. పల్లి మండలం, వగళ్ళ పంచాయితీ కరీమ ఫంక్షన్ హాల్ నందు బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృత సమావేశం ను పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ బాబు చెప్పడమే తప్ప చేయడం ఏమీ ఉండదని ప్రజలకి తెలియ చెప్పడమే ఈ బాబు షూరిటీ మోసం గ్యారంటీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. వైఎస్ఆర్పిపి పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు పదవులు అప్పజెప్పడంతోపాటు సన్మానించి ప్రశంస పత్రాలను మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, జడ్పిటిసి గజ్జల శృతి రెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, పోత్తపు సతీష్ రెడ్డి, పెద్ద సిద్దయ్య, దినేష్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, బీసీ మండల అధ్యక్షుడు నాగేశ్వర, వాలంటీర్ల సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, వంక వడ్డీ పల్లి రమేష్ మల్లికార్జున్ రెడ్డి, కోర్టు సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తోపల్ సర్పంచ్ ఆనంద్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, చీనేపల్లి రమణారెడ్డి, గారంపల్లి డాబా బాబు, శ్రీకాంత్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కేశవరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు నాగ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ముందుంటాం:వాసవి క్లబ్

(1వ పేజీ తరువాయి)పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం 2000 లీటర్లు నీటి ట్యాంకును వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ అధ్యాపక బృందానికి వాసవి క్లబ్ సభ్యులైన కామిశెట్టి బద్రీనాథ్ కామిశెట్టి గోవర్ధన్ వారి కుటుంబ సభ్యుల తరఫున స్వచ్ఛందంగా అందజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ పెండ్యాల విజయకుమార్ రీజియన్ ఐవి చైర్మన్ గాదంశెట్టి సుమన్ కుమార్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ తిరునామల సత్యనారాయణ కోశాధికారి టంగుటూరి దశరథ , కామిశెట్టి బద్రీనాథ్ , గర్రె వెంకట నరసయ్య , పెసల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు .

## జోరుగా వైకాపా జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారం

(1వ పేజీ తరువాయి)వెంకట్రామిరెడ్డిలను గ్రామనాయకులు బలరామి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి మరియు వందలాదిమంది మండల నాయకులు , కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఓటమి నుంచి తప్పించుకునేందుకే లేనిపోని ఆరోపణలు

(1వ పేజీ తరువాయి)శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా జడ్పిటిసిపి ఎన్నికల్లో వైసీపీ నాయకులు వివరిస్తున్న తీరు విచిత్రంగా ఉందని వారు వ్యవహార శైలి ప్రవర్తన చూస్తే ప్రభుత్వం మీద పోలీసుల మీద నెపంవేసి ఎన్నికలనుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లుందన్నారు. పులివెందులలో అరాచకాలు దౌర్జనలు చేస్తున్నది వైకాపా వారిని అందుకు నిదర్శనం ఈ కొత్త పొల్లు జరిగిన సంఘటన అన్నారు. పోలీసులు ప్రచారాన్ని నిర్వహించుకోవ దానికి పార్టీలకు విధివిధానాలు ఏర్పాటు చేసి ఏ ఊరిలో ఎవరు చేసుకోవాలో అనుమతులు ఇచ్చారని కానీ బుధవారం నల్లగొండ వారి పల్లి లో వైకాపా నాయకులు రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు అనుమతి లేకుండా ప్రవేశించి అక్కడ టిడిపి కి ఎలా మద్దతిస్తారో తర్వాత జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రెచ్చగొట్టే విధంగా బెదిరింపులకు పాల్పడ్డారని దీనితో తెదేపా కార్యకర్తలు తెదేప నాయకులు ఫోన్ చేయడంతో అక్కడికి వెళ్లి ఎందుకు బెదిరిస్తున్నారని అడిగినందుకు కార్యకర్తపై దాడి చేశారని దీనితో ఇరువు వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని ఇందులో ఇరువురి పార్టీల వారికి గాయాల య్యాయి అన్నారు. పోలీసుల అనుమతులు లేకుండా వచ్చి బెదిరించిందే కాకుండా మళ్లీ పోలీసుల పైన ప్రభుత్వం పైన నెపం మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. మొన్న శ్రీకర్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని వైయస్సార్ పాలనలో సురేష్ రెడ్డి చాలామందిని వేధింపులకు వివిధ రకాలుగా గురి చేయడంతో వారే మాటు రాసి దాడి చేశారని మాకు గాని వైకాపా వారికి కానీ అతను ఒక ప్రత్యర్థిని దీనిని కూడా లేని వారిపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నా రు. మంద బలము ఉందని అనుమతి లేకున్నా వైసిపి గుండాలతో కలిసి ర్యాలీగా వచ్చి పోలీస్ స్టేషన్ నందు డీఎస్పీనీ సతీష్ రెడ్డి మరియు మీరు బెదిరించింది మీరే కదా అన్నారు. రాచమల్లు ప్రసాద్ రెడ్డి ,సతీష్ కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నా లు చేస్తున్నారన్నా రు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన సమయం నుంచి జెడ్పిటిసి ఉప ఎన్నిక జరిగే ఏ గ్రామంలో నైనా ఒక్క వైకాపా కార్యకర్తను గాని ఒక ఓటురును గాని కొట్టిన దాఖలాలు గానీ ప్రలోభాలకు లోను చేసినట్టు గానీ నిరూపించగల రా అన్నారు. దౌర్జన్యాలకు బెదిరింపులకు కేరాఫ్ అడ్రస్ వైకాపా పార్టీని అని ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని. ప్రతి ఓటర్ కూడా తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే వసతినీ కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. మీలాగా పోలీసులు అడ్డుపెట్టుకుని నామినేషన్ పత్రాలు చించి ఓటర్లను ఓటు వేయనీకుండా చేయలేదన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా స్వేచ్ఛగా తన ఓటును ఉపయోగించు కోవచ్చున్నారు. ఈనెల 12న జరిగే పోలింగ్ రోజున ప్రజలందరూ తమ ఓటు హక్కును తెదేపాకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఆర్ తుమ్మలపల్లి గ్రామంలోకి బుధవారం సాయంత్రం ప్రొద్దుటూరుకు చెందిన రాచమల్లు అనుచర గుండాలు వెళ్ళి వైకాపాకే ఓటు వేయాలి లేకుంటే ఇబ్బందులు పడుతారని చెప్పడం, ఫోన్ పే నెంబర్లు ఇమ్మని చెప్పడం వాస్తవం కాదా అని ,ఎవరు దౌర్జన్యాలకు పాల్పడుతు న్నారో ప్రజలకు తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా ఓట్లు అడగాలే తప్ప దాడులకు పాల్పడడం హేయమైన చర్య

చెన్నూరు (పబ్లిక్ టుడే) ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్దేశ0 ప్రకారం ప్రజా బద్ధకంగా ఎన్నికలకు వెళ్లి ప్రజల మద్దతుతో విజయం సాధించాలి, అలా కాకుండా ప్రజాస్వామికంగా తమ గుండాయిజంతో, రౌడీయిజంతో బరితెగించి కూటమి నేతలు ఒక బీసీ నాయకుని పై అత్యంత పాశ్యవికంగా దాడులకు పాల్పడడం ఎంతవరకు సబబు అని వైఎస్ ఆర్ సి పి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై అత్యాయత్నం వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై కూటమి నాయకులు రాడ్లతో దాడి చేయడం హేయమైన పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. పులివెందుల జడ్పిటిసి ఉపఎన్నికవేళ నల్లగొండువారి పల్లె గ్రామంలో పర్యటించి అక్కడ ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్సార్ సిపి నాయకుల పై టిడిపి నాయకులు దాడులకు తెగబడడం అదేవిధంగా వారిని తులముట్టించేందుకు పదక రచన



చేయడంబాధాకరమన్నారు. ప్రజాస్వామ్య యుతంగా గెలవలేమని భావించి ఈ విధంగా భయభ్రాంతులకు గురిచేసి కుట్రలు కుతంత్రాలు పని గెలవాలనుకోవడం మూర?త్వమని ఇది మంచి పద్ధతి కాదని ఇది ఆటవిక పాలనకు అద్దం పడుతుందని ఆయన కూటమి నేతలకు హితవు పలికారు. ప్రజాస్వామిక బద్ధంగా ఇంటింటికి వెళ్లి ఓటును అర్థిస్తున్న నాయకులను, అడ్డుకునేందుకు అరుపులు, కేకలు వేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ భుజంపై, తలపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయనకు తీవ్ర గాయాల కావడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే ఆయనకు సంబంధించిన రేంజ్ రోవర్, ఫార్చునర్, స్కార్పియో వాహనాలను సమ్మెటలతో ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఓ ఇంట్లో వైసిపి నాయకులు ఉన్నారని కారణంగా ఆ ఇంట్లో మహిళలు ఉన్నప్పటికీ ఆ ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పట్టించేందుకు టిడిపి మూక విఫలయత్నం చేయడం దారుణమని తెలిపారు. అక్కడ గ్రామస్తులు తిరగబడటంతో కూటమి అల్లరిముకలు వెను తిరిగి వెళ్లడం జరిగిందని ఇంత దారుణంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతున్నదని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలివేటుగా ఆయన అభివర్ణించడం జరిగింది. కూటమి నేతలు సార్వత్రిక ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేయలేకనే ఇలాంటి దౌర్జన్యకాండ కు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. తమ అరాచకాలతో ఎలాగైనా సరే పోలింగ్ రోజున ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రాకుండా చేసి.. ఓటింగ్ క్యాప్చర్ చేసి గెలవాల నే కుతంత్రంతో ఇలా చేయడం జరుగుతుందని ఇదిప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన కూటమి వక్రబుద్ధిని ఎండగట్టారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించే విధంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

చింతకొమ్మదిన్నె : పబ్లిక్ టుడే,డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఈగల్ అధికారులు పేర్కొన్నారు.గురు వారం 'ఈగల్' ( ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఆధ్వర్యంలో జడ్ పి హెచ్ స్కూల్ నాగిరెడ్డి పల్లె గ్రామము,సికె దిన్నె మండలం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, ఇతర డ్రగ్స్ కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్.డి.పి.ఎస్ చట్టాలు, ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని కఠిన శిక్షలు వివరించారు. ఇంటి సమీపం లో,లేదా పాఠశాల సమీప ప్రాంతా ల్లో ఎక్కడైనా డ్రగ్స్ దుర్వినియోగం లేదా గంజాయి విక్రయాలపై సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు అందించాలని సూచించారు. కార్య క్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, అధ్యాపకులు మాదక ద్రవ్యాల నివారణలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసులు,నార్కోటిక్ సెల్ సిబ్బంది,'ఈగల్' సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాలక్ష్మి విగ్రహానికి ఆశ్రయం కల్పించండి

### చిటికివారిపల్లె గ్రామస్తుల ఫిర్యాదు

బి. కొత్తకోట ఆగస్టు 7 పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె నియోజకవర్గం బి. కొత్తకోట మండల పరిధిలోని భయప్ప గారి పల్లె వద్ద ఆవిర్భవించిన మహాలక్ష్మి విగ్రహానికి ఆశ్రయం కల్పించి సంబంధిత మహాలక్ష్మి ఆలయ ప్రస్థానాన్ని నిర్ధారించాలని చిటికి వారి పల్లి గ్రామస్తులు గురువారం తహసీల్దార్ బాబ్ జాన్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీలం వారిపల్లి పంచాయతీ బయ్యప్ప గారి పల్లె లో 21-8-2019లో సర్వేనెంబర్ 250 ఖాతా నెంబర్ 670 పట్టాదారు అరవ వెంకటరమణ సాగు భూమిలో పురాతన మహాలక్ష్మి విగ్రహం తో పాటు ప్రాచీన ఆలయ అవశేషాలు లభ్యమైనట్లు చెప్పారు. పూర్వం ఇక్కడ హిందూ ఆధ్యాత్మిక ప్రాచీన మహాలక్ష్మి ఆలయం ఉన్నట్లు ఆనవాళ్లు చెబుతున్నాయి. కావున పై భూమిపై అధికారిక పరిశీలన మరియు సర్వే నిర్వహించి పురావస్తు శాఖ మరియు దేవాదాయ శాఖ లకు సమాచారం అందించి వారసత్వ విలువలను గుర్తించి సంరక్షించాలన్నారు. దీంతోపాటు మహాలక్ష్మి విగ్రహంతో పాటు ఆలయానికి సంబంధించిన పురాతన అవశేషాలను సమర్పించాలని, ఆలయ స్థలంగా నిర్ధారించబడినట్లయితే దాన్ని రక్షిత వారసత్వస్థలంగా ప్రకటించి అనుగుణంగా ఆలయ లేదా ప్రభుత్వ నియంత్రణ కు ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు ఈ పవిత్ర చారిత్రాత్మక వస్తువుల భద్రతపై ఆందోళన చెందుతున్నామని దయచేసి ఈ అమూల్యమైన వారసత్వాన్ని నిలబెట్టడానికి రెవిన్యూ అధికారులు బాధ్యత





# ఆ ముగ్గురు చంపినట్లు సంతకం పెట్టమని ఒత్తిడి

**తప్పు చేసిన వారికి శిక్ష పడాలని**
**ఆరేళ్లుగా పోరాటం**
**జయంతి వేడుకలకు వెళ్లాలన్నా**
**భయపడుతున్న అమ్మ**
**న్యాయం కోసం పోరాడితే మాపై కేసులు**
**ప్రజా తీర్పులోనైనా శిక్షపడేలా చేయండి**
**వైయస్ వివేక కుమార్తె సునీత**

పులివెందుల ప్రతినిధి (పబ్లిక్ టుడే ): పులివెందులలో నాటికి నేటికి పరిస్థితులు ఏమాత్రం మారలేదని నాడు నన్ను బెదిరించి మా నాన్నను ఆదినారాయణ రెడ్డి బీటెక్ రవి సతీష్ రెడ్డిలు చంపినట్లు సంతకం పెట్టమని నాపై ఒత్తిడి తెచ్చారని అదే మాదిరిగానే నేడు కూడా అవినాష్ రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి డిఎస్పిని బెదిరించడం మీడియా ద్వారా చూశానని తప్పు చేసిన వారికి శిక్ష పడదా అని మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి అన్నారు. గురువారం కడప జిల్లా కేంద్రంలోని ఎస్పీ



కార్యాలయం నందు ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసిన అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మా నాన్న కేసు నందు న్యాయం చేయాలని ఎస్పీ గారి ముందు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. మా నాన్న మృతదేహంపై గొడ్డలి పోటు ఉన్నా కూడా అక్కడున్నటువంటి పరిసరాలన్నీ శుద్ధి చేసి ఆనవాలు లేకుండా చేశారని నేను ఇంటికి వచ్చే సమయానికే ఇదంతా టిడిపి వారే చేశారు చంద్రబాబు డైరెక్షన్లో బీటెక్ రవి ఆదినారాయణ రెడ్డి సతీష్ రెడ్డి చేశారని వారిపై ఫిర్యాదు చేస్తూ రాసిన పత్రంపై సంతకం పెట్టాలని ఒత్తిడి తెచ్చారని మరుసటి రోజు నారాసుర చరిత్ర అని రాసినను నమ్మించారన్నారు. కానీ ఆ తర్వాతే అసలు విషయం అర్థమైందని అన్నారు. పులివెందులలో ఘర్షణలో దెబ్బతిన్న మా సమీప బంధు సురేష్ కుమార్ రెడ్డికి దెబ్బలు తగిలాయని అవినాష్ రెడ్డి అంతగా బాధపడుతున్నారని మరి మా నాన్నను చంపి మాకు లేకుండా చేసి తప్పు చేసి కూడా బయట బాహాటంగా తిరుగుతున్నారని ఆరేళ్లుగా తప్పు చేసిన వారికి శిక్ష పడాలని పోరాడుతున్నానని ఇంకా ఎంతకాలం పోరాడాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు గాని కోర్టులో గాని నిందితులకు శిక్ష పడలేదని కనీసం ప్రజా తీర్పులోనైనా శిక్ష పడాలని ఆమె కోరారు. వారే తప్పు చేసి చివరకు నేను నా భర్త రాజశేఖర్ రెడ్డి హత్య చేయించామని రుజువు చేసేలా ప్రయత్నాలు చేసి కేసులు కూడా నమోదు చేస్తున్నారని ఎక్కడ న్యాయం ఉందంటూ ఆమె ప్రశ్నించారు. పులివెందులకు నేడు జయంతి సందర్భంగా వెళ్లాలన్నా కూడా మా తల్లి వద్దమ్మా అక్కడికి వెళ్తే నన్ను ఏమి చేస్తారో నాన్నా భయం వ్యక్తం చేస్తోందని నా ఊరికి వెళ్లాలన్నా కూడా సెక్యూరిటీతో వెళ్లాల్సిన పరిస్థితి రావడం చూస్తేనే మేము ఎక్కడ ఉన్నామో అర్థం కాలేదన్నారు. తప్పు చేసిన వారికి కనీసం ప్రజాతీర్పులోనైనా న్యాయం జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. న్యాయం చివరకు గెలుస్తుందని తప్పకుండా నా విషయంలో నా వైపు న్యాయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు అంతవరకు పోరాడుతూనే ఉంటాను అన్నారు.

## అనుమతి లేకుండా ర్యాలీపై పోలీసుల పంజా

**ఎంపీ అవినాష్‌తో పాటు**
**150 మందిపై కేసు నమోదు**
**ఘర్షణ కేసులో ఇరు వర్గాలపై**
**కేసు నమోదు**

పులివెందుల టౌన్ ( పబ్లిక్ టుడే ): పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలు రాజకీయ పార్టీల మధ్య ఈటెక్కిస్తున్నది. టిడిపి, వైసిపి ఇరు పార్టీల నాయకులపై నాలుగు కేసులు నమోదు చేయడం జరిగింది. వరసగా నాలుగు రోజుల పాటు చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో పోలీసులు రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలపై నాలుగు కేసులు నమోదు చేశారు. బుధవారం పులివెందుల మండలం నల్లగొండవారిపల్లె గ్రామంలో తెదేపా, వైకాపా వర్గాల మధ్య ఘర్షణ లో తెదేపాకు చెందిన ధనుంజయ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించి, దాడి చేశారనే పిర్యాదు మేరకు వైకాపా నేతలు వేల్పుల రామలింగారెడ్డి, హేమాద్రి తో సహా 50 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఇదే గ్రామంలో వైకాపా నాయకుడు వేల్పుల రామలింగారెడ్డి ఫిర్యాదు మేరకు తెదేపా నాయకులు జయభారత్ రెడ్డి, శ్రీనాద్ రెడ్డితో సహా 16 మందిపై కేసులు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 6 తేదీన పులివెందుల వైకాపా క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యర్యంలో భారీ సంఖ్యలో ర్యాలీ చేయడానికి అనుమతి తీసుకోలేదనే కారణంతో ఎంపీడీవో కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎంపీ అవినాష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డితో సహా 150 మంది వైకాపా నాయకులపై పులివెందుల పోలీసులు ఎన్నికల ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేశారు. ఇటీవల వైకాపా నుంచి తెదేపాలో చేరిన విశ్వనాథెడ్డి ని ఫోన్ లో బెదిరించాలని విశ్వనాథ్ రెడ్డి ఫిర్యాదుతో వైకాపాకు చెందిన వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, తుమ్మలపల్లి కి చెందిన గంగాధర్ రెడ్డిపై కేసులు నమోదు చేశారు. మొత్తానికి ఉప ఎన్నికలు పులివెందులలో ఎప్పుడు లేని విధంగా టిడిపి, వైసిపి మధ్య వైశ్యామ్యాలు పెంచుతున్నాయని చెప్పవచ్చు. ఈ సంఘటనలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి.





## జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ఆక్రమణ నియంత్రించండి

తంబళ్లపల్లె ఆగస్టు 7 పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె మండల కేంద్రం లోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ కు చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకోవడంపై స్థానిక టిడిపి నేతలు తాసిల్దార్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. గురువారం టిడిపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు టిఎన్ కుటుంబీకులు స్థల విరాళం తో సహకరించారని అలాంటి స్థలాన్ని కొందరు ఆక్రమించినట్లు చెప్పారు. కాలేజీ విద్యార్థులు క్రీడా మైదానం లేక క్రీడలు కొనసాగింపుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఆక్రమించిన కాలేజీ క్రీడా స్థలాన్ని సర్వే నిర్వహించి గ్రౌండ్ ను దురాక్రమణ నుండి కాపాడాలని తాసిల్దార్ ను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్, వికలాంగ అధ్యక్షుడు రామాంజులు, టైలర్ శ్రీనివాసులు, దళిత నాయకులు రెడ్డప్ప, ఐసుల కృష్ణ, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం ఓటెయ్యండి.. అభివృద్ధిని చూడండి

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి లతారెడ్డిని గెలిపించండి

## ఎర్రబల్లి కొత్తపల్లి ప్రచారంలో టీడీపీ నాయకులు

పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే ): ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి మార్పు చేసి సైకిల్ కి ఓటెయ్యండి మేము చేసే అభివృద్ధిని చూడండి అంటూ తెదేప నాయకులు భూపేష్ రెడ్డి, బీటెక్ రవి, మాధవి రెడ్డిలు అన్నారు. పులివెందులలోని జడ్పిటిసి ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎర్రబెల్లి కొత్తపల్లి గ్రామం నందు అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అప్పుడే మీ ఓటుకు విలువ ఉంటుందని అన్నారు ఎర్రబల్లి చెరువుకు నీళ్లు రావాలన్నా ఈ ప్రాంతంలో రైతులు బాగుపడాలన్న ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు కావున 12వ తేదీ జరిగే జడ్పీటీసీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా మారెడ్డి



లతా రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికి వెళ్లి మా వద్దకు వచ్చిన దీర్ఘకాలిక సమస్యను వెంటనే పరిష్కరించామని కావున తెదేపాకు ఓటెయ్యండి మీ సమస్యలన్నిటికీ పరిష్కారాలు మేము చూపిస్తామని వారు ప్రజలకు అభయం ఇచ్చారు. ఇన్ని సంవత్సరాలుగా వైకాపాకే మీరు ఓటు వేస్తున్న మీ సమస్యలు ఎక్కడ పరిష్కారం అయ్యాయని అదే మాకు ఒకసారి అవకాశం ఇస్తే మేము ఎలా చేస్తామో మీకు చేసి చూపిస్తామన్నారు. మేము అభివృద్ధి చేసి చూపించకపోతే ఇక ఏ ఎన్నికల్లో కూడా మాకు ఓటేయొద్దని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి వేముల టిడిపి నాయకులు పార్థసారథి రెడ్డి ,శేషారెడ్డిలు,గ్రామ నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వైకాపా నుంచి 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

ఇ కొత్తపల్లి గ్రామంలో పుష్పగిరి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగింది గురువారం మధ్యాహ్నం పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో వారు పార్టీ కండవ కప్పు కున్నారు. ఈ సందర్భంగా పార్టీల చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చూస్తున్న అభివృద్ధి పనులకు మా వంతు సహాయంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది అన్నారు సార్ నమస్తే మా గ్రామము నుంచి కుటుంబ అభ్యర్థి లతారెడ్డి కి అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి బాలగంగాధర్ యాదవ్ ఈశ్వర్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతం



పులివెందుల (పబ్లిక్ టుడే): భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతమైనదని అలాగే కవులు కళాకారులకు ఆశ్రయం కల్పించి తెలుగు సాహిత్యానికి ప్రాణం పోసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు అని వక్తలు కొనియాడారు. దక్షిణ భారత దేశంలో అనేక ఆలయాలు నిర్మింప చేసి మన సంస్కృతి సంప్రదాయాలను, అనేక చెరువులు తవ్వించి రైతన్నల కష్టాలను తీర్చిన గొప్ప చక్రవర్తి అని వక్తలు కొనియాడారు. పులివెందుల పట్టణంలో గురువారం శ్రీకృష్ణదేవరాయ516వ పట్టాభిషేక మహోత్సవ%శీ% ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు భాషాభిమానులు, బలిజ సంఘం నేతలు, స్థానిక పూలంగల్లసర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయహో శ్రీకృష్ణదేవరాయ అంటూ నినదించారు. ఈ సందర్భంగా తెలుగు భాషాభిమానులు, పులివెందుల బలిజ సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, ఐటీఐ ఆంజనేయులు, తదితరులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు భారత దేశంలో ఎన్నో గుళ్ళు గోపురాలు నిర్మాణం తో పాటు తెలుగు భాష మహోన్నతకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో పులివెందుల కు చెందిన బలిజ సంఘం నేతలు బత్తల నాగశేకర, నారాయణస్వామి, సుబ్బరాయుడు, గూడూరు జగన్ ,ఓం ప్రకాష్ , అంబక పల్లె బాబు, అనిమల రామ్మోహన్, శ్రీరాములు, మునయ్య, చాగలేటి శీను, ప్రభాకర్, చలపతి, నారాయణస్వామి, సర్వేష, ప్రతాప్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### .అంధుల ఆశ్రమంలో అన్నసంతర్పణ.

శ్రీకృష్ణదేవరాయ 516వ పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గీతా మందిరం వద్ద ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అన్న సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆశ్రమ నిర్వాహకులు అనిమేల రామ్మోహన్, పులివెందుల బలిజ సంఘం నాయకులు ఐటిఐ ఆంజనేయులు, ఆంజనేయులు, సుబ్బరాయుడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వరిలో సాలు నాటు విధానంతో దోమపోటు నివారణ

పబ్లిక్ టుడే సుండుపల్లి: మండలంలోని సిద్ధారెడ్డి గారి పల్లికి చెందిన కవులు రైతు. గిటక్లాల లక్ష్మయ్య రెండు ఎకరాముల పొలంలో గురువారం బీపీటీ రకం వరి నారు నాటించడం జరిగినది అందులో ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు వీర నాగయ్య ఆంజనేయులు నాయుడు కలిసి సాలు నాటు విధానం వలన గాలి వెలుతురు బాగా వస్తుందని. పిలకల శాతం బాగా వస్తాయని రైతులకు కలుపు ని కలుపు కావలసిన కూలీలు ఖర్చు తగ్గుతుందని దోమపోటును నివారించవచ్చని ఎలుకల బారి నుండి కాపాడుకోవచ్చు వచ్చాని తెలిపినారు ఈ విధముగా మండలములోని ప్రతి ఒక్క రైతులు ఈ విధానాన్ని పాటించడం వలన అధిక ఆదాయం పొంది ఖర్చులు తగ్గి రైతులకు ఎంతో ఉపయోగదాయకంగా ఉంటారని ఈ విధానాన్ని పాటించాలని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ వీర నాగయ్య ఈ నటించార్జ్ ఆంజనేయులు నాయుడు లీడ్ ఫార్మర్ షబానా రైతు గెటగాళ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# కన్నెమడుగు ఆలయ వీరభద్రుడు అందరివాడు

## ప్రోటోకాల్ ఉల్లంఘించి బుకాయింపా!

తంబళ్లపల్లె ఆగస్టు 7 పబ్లిక్ టుడేః తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు ఆవు దేవత ఆలయ వీరభద్ర స్వామి అందరివాడు. ఆలయ విగ్రహ ప్రతిష్టలో ప్రోటోకాల్ పాటించకపోగా ఓ వర్గం బుకాయింపులకు దిగడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగులచంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి కోట బి.ఎం.ఆర్,మాజీ జెడ్పిటిసి రామచంద్ర, రమణారెడ్డి,లు ఎద్దేవా చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో టిడిపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఆలయానికి ఎండోమెంట్ నిధులు రూ 1.07 కోట్లు మంజూరు కాగా కన్నెమడుగు దాయాదులు కాంట్రిబ్యూషన్ తో ఆలయ నిర్మాణం జరిగితే విగ్రహ ప్రతిష్టలో ప్రోటోకాల్ పాటించక పోవడంపై మా నాయకుడు జయచంద్రారెడ్డి నిలదీస్తే వైకాపా



నాయకులకు ఉలుకెందుకని ప్రశ్నించారు. రూ 86 లక్షలు ప్రభుత్వం నిధులు మా కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తే ప్రోటోకాల్ ప్రకారం దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రి, తంబళ్లపల్లి ఇన్చార్జిను పిలవకపోవడం కనీసం ఎండోమెంట్ అధికారుల అనుమతి లేకుండా వైకాపా చేసిన ప్రోటోకాల్ ఉల్లంఘన పై చర్యలు తప్పవని హెచ్చరించారు. కన్నె మడుగు దాయాదులు పవిత్రంగా చేసుకునే ఈ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు రాజకీయరంగు పులిమి ప్రశాంతంగా ఉన్న తంబళ్లపల్లె లో చిచ్చు రేపడం పెద్దిరెడ్డి కుటుంబానికి దక్కినట్లు విమర్శించారు. వైకాపా నాయకులు ప్రోటోకాల్ ఉల్లంఘించినందుకు పవిత్రమైన వీరభద్ర స్వామి ఆలయ దాయాదులందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో ఎక్కడ ప్రోటోకాల్ పాటించారా మా ఏడాది కూటమి పాలనలో విశేష అభివృద్ధి సాధించామని జి జె ఎస్ అభివృద్ధి పనులు, ప్రోటోకాల్ పాటించడంలో గోపి దిన్ని దళితవాడ శిలాఫలకమే మీకు ప్రత్యక్ష సాక్ష్యం అని విమర్శించారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు రాజకీయాల పేరుతో దేవుళ్ళు, ప్రజలను అడ్డుపెట్టుకొని చిచ్చు పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అదేవిధంగా మచ్చలేని మా నాయకుడు జయచంద్రారెడ్డి పై అసభ్యకర పోస్టింగులు పెడితే సహించేది లేదని పోస్టింగులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీష్, జయరాం రెడ్డి, శేఖర్ రెడ్డి,భాస్కర్, బాబ్జాన్ లు పాల్గొన్నారు.



## హెచ్ఐవి స్థితి ప్రతిఒక్కరు తెలుసుకోవాలి

పులివెందుల టౌన్ (పబ్లిక్ టుడే) : హెచ్ ఐ వి స్థితి ప్రతి ఒక్కరు తప్పకుండ తెలుసుకోవాలి అని ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్ ఎస్ ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహనా సదస్సు కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సిలర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తం గా ఉండాలని, యువత ఎక్కడ ఎలాంటి చిన్న, పెద్ద సమావేశం అనే తేడా లేకుండా హెచ్ ఐ వి గురించి చర్చించుకోవాలని హెచ్ఐవి తో పాటు సుఖ వ్యాధులు, క్షయ వ్యాధుల గురించి వివరిస్తూ ఆ వ్యాధుల లక్షణాలు, సోకే మార్గాలు, సోకని మార్గాలను అలాగే తీసుకోవలసిన జాగ్రత్తలు, వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ హెచ్ఐవి సోకక ముందే హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాబోయే తల్లులు మీరంతా ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్, ఫాస్ట్ అలవాటు మానుకుని, నిత్యం పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొంటూ ప్రతిఒక్కరు ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ కో. ఆర్డినేటర్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో.ఆర్డినేటర్ శ్రీనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల అరెస్ట్ అక్రమం

## కామనురు శ్రీనివాసులురెడ్డి సిఐటీయు

కడప పబ్లిక్ టుడే: విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం "ఛలో విద్యుత్ విద్యుత్ సౌధ" విజయవాడ నందు సామూహిక రాయబారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో వేలాది మంది విద్యుత్ కార్మికుల పాల్గొన్న సందర్భంలో పోలీసుల బలగాలతో ఎక్కడికి అక్కడ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని పి సుదర్శన్ రెడ్డి.ప్రధాన కార్యదర్శి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ , కామనురు శ్రీనివాసులురెడ్డి సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు

తీవ్రంగా ఖండిస్తుంది, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని పలు దాపాలుగా వినతి పత్రాలు ఇచ్చి విన్నవించుకున్న పట్టించుకోని యాజమాన్యం గతి లేని పరిస్థితిలో విద్యుత్ సౌధాను ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు, చర్చలకు పిలిచి సమరస్యంగా సమస్యలు పరిష్కరించాలే




తప్ప ఇలా పోలీస్ బలగలను పెట్టి అక్రమంగా అరెస్టులను చేయడం హేయమైన చర్య అని యు ఈ ఈ యు- సి ఐ టి యు రాష్ట్ర , జిల్లా కమిటి లు తీవ్రంగా ఖండిస్తూ, అరెస్టు చేసిన కాంటాక్ట్ కార్మికులను ఉద్యోగులను వెంటనే విడుదల చేయాలనీ అన్నారు .ఈ కార్యక్రమం లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ నాయబ్ రసూల్, డిస్కామ్ ఉపాధ్యక్షులు శీలం సుబ్బరాయుడు, కడప జిల్లా అధ్యక్షులు నగసుబ్బయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. వి. రమణ, , సుబ్బరాజా పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఎం.ఎల్.సి రమేష్ యాదవ్‌పై దాడి

పబ్లిక్ టుడే సుండుపల్లి: ఆగస్టు 07: సుండుపల్లి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై జరిగిన దాడి అమానుషమని రాష్ట్ర వైఎస్ఆర్ టి యు సి బెల్లం సంజీవరెడ్డి పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీపై దాడి చేయడం ఎంతవరకు న్యాయ అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లే ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చేతులు ఎత్తేయడం, ప్రజాస్వామ్య విలువలను దిగజార్చుతుందన్నారు. ఒక గ్రామంలో వాహనం అడ్డగించి, దానిని ధ్వంసం చేయడం, బీసీ వర్గానికి చెందిన రమేష్ యాదవ్ పై, అలాగే వేల్పుల రాము అనే వ్యక్తిపై దాడులు చేయడం బాధాకరమని ఆయన తెలిపారు.

# తల్లిపాల సంస్కృతిని కాపాడే బాధ్యత అందరిదీ

పీలేరు, ఆగస్టు 7, పబ్లిక్ టుడే: పీలేరు ప్రాంతీయ వైద్యశాల నందు తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ

పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే తల్లిపాల వారోత్సవాలు యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని పీలేరు ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు దినాన్ని పురస్కరించుకొని పవర్ పాయింట్ సహకారంతో మండల పరిధిలోని రేగల్లు తలుపుల ఆశా కార్యకర్తలకు ఏ యన్ యం లకు "తల్లిపాలు-మాత శిశువుకు కలుగు ప్రయోజనాలు" అంశముపై అవగాహన కల్పించారు. బిడ్డలు బహుళ




ప్రయోజకులు కావాలంటే తల్లి నుండి ప్రేమతో కూడిన స్పర్శ, పలకరింపు, అన్నిటికిమించి పుట్టిన గంటలోపు అమ్మపాల అవస్యతను ప్రతి కాబోయే అమ్మ కి తెలియాల్సిన ఆవశ్యకతను డా: చంద్రశేఖర్ వివరించారు.

పిల్లల ఆకలి సంకేతాలను గుర్తించే నైపుణ్యం తల్లులకు వివరించడమే కాకుండా పోతపాలు వల్ల బిడ్డలకు కలిగే నష్టాలు గురించారు. తల్లిపాలు బలవర్ధకమైనవి, పోషకాల లభ్యత ,వ్యాధుల నుండి రక్షణ, రోగనిరోధకతను పెంచడం ,ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ, మొదలగు అంశాలగూర్చి అందురు వైద్యాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరస్వతి ఆర్ఎంఒ, డాక్టర్ శివయ్య చిన్నపిల్లల వ్యాధినిపనులు,డాక్టర్ చంద్రశేఖర్ (తలుపుల) డాక్టర్ రాధ మాధవి (రేగల్లు), తలుపుల రేగల్లు పర్యవేక్షణధికారులు, ఏఎన్ఎం లు,సి హెచ్ ఓ లు, ఆశా, అంగన్వాడీకార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.



## చిన్నపిల్లల వ్యాధులపై ఫోన్‌లో సంప్రదించండి

పబ్లిక్ టుడే సుండుపల్లి: చిన్నపిల్లల వ్యాధులపై తాను అందుబాటులో లేనప్పుడు ఫోన్ లో కూడా సంప్రదించవచ్చని ప్రభుత్వ వైద్య అధికారి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దిలీప్ గుప్తా పేర్కొన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ దిలీప్ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తామని కావున పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స లు చేయించుకోవచ్చని తెలియజేశారు అలాగే డాక్టర్ పరా ఖ ణం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో గోపి పెరిగిందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవచ్చని కావున ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు.

## ఆల్ ఇండియా విశ్వకర్మ సమాజ్ యూత్ ప్రెసిడెంట్-బ్రహ్మ శ్రీ విశ్వనాథ్ ఆచార్య

మైదుకూరు పబ్లిక్ టుడే: ఆల్ ఇండియా విశ్వకర్మ సమాజ్ యూత్ ప్రెసిడెంట్, కడప పార్లమెంటు విశ్వబ్రాహ్మణ నాయకులు బ్రహ్మ శ్రీ విశ్వనాథ్ ఆచార్య గారిని, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విశ్వనాధ్ ఆచారి మాట్లాడుతూ, బీజేపీ మైదుకూరు ఇంచార్జ్ సుబ్బరాయుడు గారి ఆదేశాల మేరకు మరియు ప్రధాని నరేంద్ర మోడీ గారి ఆశయాలకు, రాజకీయాలలో యువత ప్రాముఖ్యత భారతదేశానికి భవిష్యత్తులో చాలా అవసరం అని



చెప్పిన మాటలకు ప్రభావితులై పార్టీలో భాగస్వామ్యం అయినందుకు అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు.

# తిరుపతిలో గర్జించిన బీసీ నేతలు

### రమేష్‌యాదవ్‌పై దాడికి నిరసనగా ఆందోళనలు నిరసన వ్యక్తం చేసిన వైఎస్ఆర్‌సీపీ బీసీ విభాగం



తిరుపతి పబ్లిక్ టుడే ప్రతినిధి: 'తిరుపతి నగరంలో బీసీ నేతలు గర్జించారు.. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై పులివెందులలో టీడీపీ నేతలు దాడులు చేయడాన్ని ముక్త కంఠంతో ఖండించారు.. బీసీల జోలికి వస్తే ఖబడ్దార్ చంద్రబాబు.. అంటూ హెచ్చరించారు.. బీసీ ఓట్లతో గెలిచి.. బీసీలపైనే అమానుషంగా దాడులకు తెగబడతారా..? ఇలాగే దాడులు చేస్తుంటే కూటమి ప్రభుత్వం కూలిపోవడం ఖాయం.. రక్తానికి రక్తం.. దాడులకు.. ప్రతిదాడులు.. తప్పక జరుగుతాయి.. కొంత సమయం పట్టవచ్చు ఏయో గానీ.. ఎవ్వరు ఏమి చేశారో… వారికి వడ్డీతో సహా తిరిగి ఇవ్వడానికి సిద్ధంగానే వున్నాం.." అంటూ తిరుపతి జిల్లా బీసీ సెల్ నాయకులు స్పష్టం చేశారు. తిరుపతి నగరంలోని బాలాజీ కాలనీ వద్దనున్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతీరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీలపై ఈ ప్రభుత్వం చేస్తున్న దాడులు, చూపుతున్న పక్షపాతంపై ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వంలో బీసీలకు చేసిన మంచి.. ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎత్తిచూపారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడిచేసిన టీడీపీ నేతలను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చట్ట సభల్లో తమ వాణిని వినిపించే ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ కల్పించలేని పోలీసులను చూస్తుంటే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని చెప్పక తప్పదన్నారు. పరిపాలన చేతకాక రాక్షసత్వంతో, బీసీలపై దాడులకు తెగబడుతున్న ఈ ప్రభుత్వంను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.